



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
సోమవారం 14 ఏప్రిల్ 2025 3 పేజీలు



# చిన్ననాటి సరదాలేవి? ఆటలేవి?

- స్మార్ట్ ఫోన్‌తో బాల్యం బందీ
- స్మార్ట్‌పోన్ల వాడకం అలవాటు పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- కనుమరుగవుతున్న ఆటలు
- ఫోన్లు వద్దంటే గోల గోల

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఆటలు, సరదాలు.. బాల్యం అదో అనుభూతి.. జీవితంలో వెనక్కి వెళ్ళి చూసుకుంటే ఎన్నో అనుభూతులు.. అవన్నీ ఒకప్పుడు.. ఇప్పుడు అవేం కనిపించడం లేదు. ఆటలంటే స్మార్ట్ ఫోన్లలో గేమ్స్ మాత్రమే. ఒకప్పుడు ఒంటినిండా చెమట పట్టి, ఆరోగ్యం వచ్చేది. కానీ ఇప్పుడు ఏసీ రూముల్లో మంచాల మీద, కుర్చీల్లో, సోఫాల్లో కూర్చుని ఆడేసుకుంటున్నారు. శరీరక సౌష్టవం కోసం, మానసిక ఉల్లాసం కొరకు తర తరాలనుండి ఆటలు ఒక అద్భుతమైన సాధవముగా ఆటలు మనం పరిగణిస్తుంటాం. మన వాళ్ళు రక రకాల ఆటలు ఆడుతూ ఉండేవారు. సెలవులు వచ్చాయంటే అమ్మమ్మ ఇంటికో, మేనత్త ఇంటికో వెళ్లి హాయిగా ఆటలాడుకునేవాళ్ళం. కానీ ఇప్పుడు అవి కనిపించడం లేదు. 2లో



### అంబేద్కర్ ను రాజకీయంగా మాన సికంగా

## క్షోభకు గురి చేసింది కాంగ్రెస్ పార్టీ

### - ఎంపీ ధర్మపురి అరవింద్

**సూర్య - మోపాల్**

భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజకీయంగా, మానసికంగా ఎంతో క్షోభకు గురి చేసి లోకసభ ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను పని గట్టు కొని కాంగ్రెస్ పార్టీ ఓడించి అంబేద్కర్ చావుకు ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీయే ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వాఖ్యలు చేసారు. కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజకీయంగా వాడుకోవడం తప్ప అంబేద్కర్ ను ఏనాడు గౌరవిం చిందిలేదని మండి పడ్డాడు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని పులంగ్ చౌరస్తా వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమములో పార్లమెంట్ సభ్యులు అరవి ంద్ ధర్మపురి, నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యు లు దాన్ పాల్ సూర్యనారాయణ, అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు. అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూల మాలలు వేసి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్బంగా ఎంపీ ధర్మ పురి అరవింద్ మాట్లాడుతూ భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఒక రోజు ముందు బీజేపీ పార్టీ ఆధ్వర్య ంలో అంబే ద్కర్ విగ్రహాల శుద్ధి కార్య క్రమాన్ని (మిగతా 2లో)




## లెండి నాగమడుగు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

లెండి నాగమడుగు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. హైదరాబాదులోని ఎర్రమ ంజిల్లో గల జల సౌధలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన నీటి పారుదల శాఖ సమీక్షా సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదివారం పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో (మిగతా 2లో)



## పోల్కంపేటలో వడగళ్ల వాన

### - తడిసిన వరిదాన్యం, గన్ని బ్యాగులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం మధ్యానం కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యం,గన్ని బ్యాగులు తడిసి పోయాయి.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం అకాల వర్షంతో తడిసి పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోల్కంపేట్, గ్రామంతో పాటు (మిగతా 2లో)



# చిన్ననాటి సరదాలేవి? ఆటలేవి?

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వైకుంఠ పాళీ, గోటిబిళ్ళ, బిళ్ళంగోడు, గిల్లి దండా, ఛిల్లా కట్టే.. ఇలా ఎన్నో ఆటలు. ఇప్పుడు ఇవేం కనిపించడం లేదు శారీరక శ్రమ లేనేలేదు. కబడ్డీ, క్రికెట్, హాకీ, బ్యాడ్మింటన్ లాంటివి మాత్రమే కనిపిస్తున్నాయి. కోతి కొమ్మచ్చి, దొంగ పోలీస్, నేల-బండ, తొక్కుడు బిళ్ళ, బొమ్మల పెళ్ళి ఇలాంటివి కనుమరుగు అయిపోయాయి. సోషల్‌మీడియా, వీడియోలు, ఇంటర్నెట్ గేమ్స్‌లో తలమునకలు అవుతున్న యువత అనేక బాల్య స్మృతుల్ని కోల్పోతుంది. చిన్న వయసు పిల్లలు కొన్ని గంటలకుపైగా స్మార్ట్‌ఫోన్‌లోనే గడుపుతున్నారంటే పరిస్థితి ఎలా తయారైందో అర్థం చేసుకోవచ్చు. మూడేళ్ల వయసు పిల్లలు స్మార్ట్ ఫోన్ కి బానిసలుగా మారారు.చేతిలోంచి ఫోన్ లాక్కుంటే రెండేళ్ళ లోపు పిల్లలు ఏడుపు లంకించుకు ంటారు. కోవిడ్ మహమ్మారి పిల్లల చదువులను దారుణ ంగా దెబ్బతీసింది. దీంతో వారంతా స్మార్ట్‌ఫోన్లకు బానిసలుగా మారిపోయారు. ఆన్‌లైన్ క్లాసుల కారణంగా తల్లిదండ్రులు పిల్లలకు అనివార్యంగా స్మార్ట్‌ఫోన్లు చేతికివ్వాల్సి వచ్చింది. కొవిడ్ మనల్ని వీడినా స్మార్ట్‌పోన్ల వాడకం అలవాటు పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇన్‌స్టాగ్రామ్,వాట్సాప్, ఫేస్‌బుక్, టెలిగ్రాం,ఎక్స్.. వంటివి సోషల్ మీడియ ఖాతాలు సృష్టించు కోవడానికి అనుమతులివ్వగా.. పదేండ్లలోపు పిల్లలు కూడా తప్పుడు వయసుతో ఖాతాలు తెరుస్తున్నారు. వీటిపై ఆయా సంస్థలు నివారణ చర్యలు చేపట్టడంలేదు. దీంతో ఫోన్‌కు బానిసై మానసిక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటు న్నారు. ఈ వయో పరిమితిని 15 ఏండ్లకు పెంచాలని కొంత మంది అభిప్రాయ పడుతున్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా వారికి సోషల్ మీడియా ఖాతాలు ఇవ్వకూడదు. కానీ అవేం జరగడంలేదు. చిన్నారులు ఖాతాలు ఎడాపెడా తెరిచేస్తున్నారు. తల్లిదండ్రులు ఉద్యోగస్తులు, వ్యాపారులు కావడం వల్ల వారిపై అజమాయిషీ వుండడంలేదు. ఒత్తిడి దూరం కావడానికి కొంత మంది స్మార్ట్ ఫోన్లు ఇస్తు న్నారు. స్కూల్ కార్యక్రమాలు ఆన్‌లైన్ కావడం వల్ల ఇది ఒక్క వ్యసనంగా అలవాటయ్యాయని తెలుస్తోంది. యథా పేరెంట్స్%ొ% తథా చిల్డ్రన్స్ అన్నట్టుగా తల్లిదండ్రులు ఎక్కువగా గాడ్జెట్స్ వాడటం వల్ల పిల్లలు స్మార్ట్ ఫోన్లకు అతుక్కుపో తున్నారు. మార్కెట్లోకి వచ్చే కొత్త ఫోన్లకు పిల్లలు త్వరగా అట్రాక్ట్ అవుతున్నారు. తల్లిదండ్రుల మీద వత్తిడి తెచ్చి మరీ కొత్త గాడ్జెట్స్ కొనేస్తు న్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే బాల్యం స్మార్ట్ ఫోన్లకు బందీ అయి, ఉల్లాసంగా మాయం అయ్యే ప్రమాదం ఉంది.



## గ్రామ సమాఖ్య సమావేశం

**సూర్య రాజంపేట**

రాజంపేట గ్రామ సమాఖ్య సమావేశం లలిత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది గ్రామ సంఘాల పరిధిలో గల చిన్న సంఘాలు సక్రమంగా సమావేశాలు నిర్వహించి పుస్తక నిర్వహణ చేసుకోవాలి. సంఘం నుండి తీసుకునే ప్రతి అప్పు కూడా ఆదాయ అభివృద్ధికి వినియోగించాలి ఎవరైనా సభ్యులు మొండి బకాయిగా ఉన్న వారినుండి రికవరీ చేయించాలి. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చిన్న సంఘ సభ్యులకు టైలరింగ్ పైన శిక్షణ కార్యక్రమం అనుభవం వున్నా వారికి స్కూల్ యూనిఫామ్ కుట్టడం కోసం ఇవ్వడం జరుగుతుంది. ఆసక్తి గల మహిళా సభ్యులు పేర్లు నమోదు చేసుకోవాలని అని సమావే శంలో తెలపడం జరిగింది. సంఘంలో లేని సభ్యులను సంఘాలలో చేర్పించడం, న్యూ ఎంటర్ప్రైజెస్ పెరటి కోళ్ల పెంపకం చేపల పెంపకం గేదెల కొనుగోలు గురించి సమావేశంలో తెలపడం జరిగింది.రాజీవ్ యువ వికాసం కింద అర్హులైన మహిళలు ధరకాస్తూ చేసుకోవాలని సూచిచడం జరిగింది.బ్యాంకు లింకేజీ 2024/25 సంవత్సరానికి రాజాంపేట్ 30 సంఘాలకు 1.64 కోట్లు సాయిరామ్ 27 సంఘాలకు 1.65 కోట్లు సంధ్య 21 సంఘాలకు 1.32 కోట్లు వినాయక 22 సంఘాలకు 1.57 కోట్లు మొత్తము రాజంపేట గ్రామంలో 102 సంఘాలకు 5.78 కోట్లు 100% ఇవ్వడం జరిగింది 100% సాధించడానికి అందరు చాలా కృషి చేశారు వివోఏలను అభినందించడం జరిగింది.శ్రీనిధి సురక్ష లోన్ భీమా పథకం కింద జాగృతి ఎంపీస్ మరణించిన కట్లకుంట్ల బాలమణి సభ్యురాలికి ఒక లక్ష భీమాకు గాను అప్పు బకాయిలు ఫోను 85943 రూపాయలను నామిని అయిన చిన్న కుమారుడు బాలకృష్ణ కాతాకు చెల్లించాలని తీర్మానించడం జరిగింది. స్కూల్ యూనిఫామ్ టీచ్చింగ్ గురించి సభ్యులకు అవగాహనా కల్పించాలని తెల్పడం జరిగింది.2024-25 సంవత్సరం సంబంధించి %ంస్త్రస్త్ర% పుస్తకాలు అన్ని ఆడిట్ కు సిద్ధం చేయాలని తెల్పడం జరిగింది.ఈ సమావేశంలో గ్రామ సమాఖ్య ఈసీ సభ్యులు సీసీ శ్రీనివాస్ వివోఏ అన్నపూర్ణ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య వేల్పూర్**

ఈనెల 27న వరంగల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ జరుగుతున్న దృశ్య అట్టి సభకు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని భారీ బహిరంగ సభ పోస్టర్ ను బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఈరోజు ఆవిష్కరించారు .ఇట్టి సభకు బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ హాజర వుతారని అన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా అర్చరీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక.

**సూర్య ఇందూర్**

ఆదివారం జిల్లా కేంద్రంలోని సంజీవరెడ్డి నగర్ కాలనీలో జిల్లా అర్చరీ అసోసియేషన్ ఎన్నికల నిర్వహించుకోవడం జరిగింది. ఈ ఎన్నికలు ఎన్నికల అధికారి గంట ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని గంట ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ నాలుగు సంవత్సరాలుగా కొనసాగు తుందని 2025-2029 తెలిపారు. అన్ని పదవులు ఒక్కొక్క నామినేషన్ రావడం వల్ల ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు వెల్లడించారు. అర్చరీ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఈగ సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం. వి. సుబ్బారావు, కోశాధికారిగా మంథని బాలగంగాధర్, ప్రధాన కార్యదర్శి గా కే. గంగరాజు, సంయుక్త కార్యదర్శిగా ఈగ పోతన్న, సభ్యుడిగా భదవత్ గణేష్ ఎంపికైనట్లు వారికి ధృవపత్రాలు అందజేశారు.ఈ ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర అర్చరీ అసోసియేషన్ అబ్జర్వర్ గా పి అరవింద్ కుమార్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ గా అంద్యాల లింగన్న, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ అబ్జర్వర్ గా మీసాల ప్రశాంత్ కుమార్ హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన అర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ తనని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ జిల్లా కమిటీకి అభినందనలు తెలిపారు. క్రీడలు జిల్లాలో మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని క్రీడాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అయన అన్నారు. అలాగే జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డ ఈగ సంజీవరెడ్డి అర్చరీ అసోసియేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ మరియు డిసిప్లిన్ కమిటీ చైర్మన్గా, వ్యవహరిస్తున్నారని, అర్చరి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులుగా ఉన్నారు కాబట్టి జిల్లాలో క్రీడను ముందుకు తీసుకెళ్లడానికి సులభంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోర్గం సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,గాధరి సంజీవరెడ్డి, సయ్యద్ నాభి తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ జెసిబి పట్టివేత

**సూర్య- నవీపేట్**

అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్ జెసిబి ని పట్టుకొని సీజ్ చేసినట్టు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం ధర్మారం గ్రామ శివారులో అక్రమంగా మొరం తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఘటన స్థలానికి వెళ్లి చూడగా మొరం తవ్వుతున్న జెసిబితో పాటు మొరం తరలిస్తున్న టిప్పరును పట్టుకొని విచారించగా వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్ తో పాటు జెసిబి ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి వాహనాల యజమాని సూర నర్సయ్య, డ్రైవర్ షేక్ జునైద్ ఖాన్ లపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ. ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలకు పాల్పడినచో చట్టరీత్యా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## అంబేద్కర్ ను రాజకీయంగా మాన సికంగా క్షోభకు గురి చేసింది కాంగ్రెస్ పార్టీ

(మొదటి పేజి తరువాయి)

చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నిజామా బాద్ నగరంలోని అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసినట్లు ఎంపీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అంబే ద్కర్ కు భారత రత్న అందించిందని గుర్తు చేసారు. ప్రస్తుతం ప్రధాని మోదీ అంబేద్కర్ జన్మించి న చోటు, మరణించిన చోటు, చదువు కున్న చోటు, తదితర ప్రాంతాలను పంచ తీర్థాలుగా ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దడానికి ప్రధాని కృషి చేస్తు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మె ల్యేలు దానన్ పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ కార్యకర్తలు తదితతులు పాల్గొన్నారు.

## లెండి నాగమడుగు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జుక్కల్ నియోజక వర్గంలోని సమస్యల గురించి మాట్లాడారు. జుక్కల్ నియోజకవర్గం లోని లెండి నాగమడుగు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని, కౌలాస్ నాలా మరమ్మత్తులు సింగీతం రిజర్వాయర్ రిటర్నింగ్ వాల్, పెద్ద ఎడిగి కాలువ మరమ్మత్తులు, బిచ్కుంద కమ్మరి చెరువు మరమ్మత్తులు చేయాలని, నియోజకవర్గంలోని చిన్న చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తోపాటు అధికారులు పాల్గొన్నారు అన్నారు.

## పోల్కంపేటలో వడగళ్ల వాన

(మొదటి పేజి తరువాయి)

వివిధ గ్రామాల్లో 30 నిమిషముల పాటు వడగళ్ల వాన కురిసింది. వర్షానికి తడిసిన వరిదాన్యాన్ని ఎలాంటి కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయాలని రైతులు అధికారులను కోరారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ శివకుమార్

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని గోర్గల్ గేటు సమీపంలో నిజాం సాగర్ ఎస్ఐ శివకుమార్ ఆదివారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీ కరణ పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలన్నారు. వాహనాలు నడిపేవారు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. వాహనదారులు వాహనాలను అతివేగంగా నడవ వద్దని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనదారులు వాహనం నడిపేట ప్పుడు హెల్మెట్లను తప్పకుండా ధరించాలన్నారు సరైన ధృవీకరణ పత్రాలు లేని వాహనదారులకు, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపే వారికి, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్లు ధరించని వారికి జరిమానాలు విధిస్తామన్నారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు కానిస్టేబుళ్లు ఉన్నారు.

## మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యం..

**- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం సందర్భంగా.**

**- మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు రాంచందర్.**

**సూర్య- నవీపేట్:**




మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్య ంగా మహిళా సంఘాలను బలో ేతం చేస్తూ. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి సంఘాల ద్వారా ప్రభుత్వ ఏర్పాటు చేస్తుందని నిజామాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు జంగిటి రామచందర్ అన్నారు. మండలంలో గల నిజాంపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకెపి మహిళలతో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఐకెపి ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది కాబట్టి రైతులు సద్వినియోగం చేసుకోని నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ పొందాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం భూమేష్ గౌడ్, బాల్ రాజ్ గౌడ్, బాల్ చందర్ గౌడ్, నీరడు బుచ్చన్న, రమేష్, పెద్దన్న, పుట్టి పోశెట్టి, గంగాధర్, నారాయణ తో పాటు ఐకెపి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే

## - షేక్ జుబేర్

**సూర్య - బాన్సువాడ**

రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వంనే నని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరికి భయపడకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పార్టీ నాయకులు షేక్ జుబేర్ పేర్కొన్నారు. ఆదివారం బాన్సువాడ పట్టణంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడా రు. బిఆర్ ఎస్ పార్టీ నుండి వెల్లిపోయిన కార్య కర్తలు తిరిగి పార్టిలోకి చేరాలని ఆహ్వానించారు. ఈనెల 15న భారత్ గార్డెన్లో జరుగబోయే సన్నా హక సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర



నాయకురాలు, ఎంఎల్ సి కవిత, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొననున్నారన్నారు. వారి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బిఆర్ ఎస్ పార్టీ కండువా కప్పుకోనున్నారని తెలి పారు. బిఆర్ ఎస్ పార్టీ నుండి వెల్లిపోయిన కార్య కర్తలు ధైర్యంగా తిరిగి పార్టిలోకి చేరి కవితమ్మ ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సన్నాహాక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలుకత్తూరి గ్రా మంలో నిర్వహించే బిఆర్ ఎస్ పార్టీ ఆవిర్భా వ సభకు నియోజకవర్గ నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్తున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు మోచి గణేష్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ యూజే(ఐ)జాతీయ అధ్యక్షులుగా శివాజీ సర్కార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఎన్యుజే(ఐ)జాతీయ అధ్యక్షులుగా ఢిల్లీకి చెందిన శివాజీ సర్కార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్ యూ జె (ఐ)ఎన్నికల అధికారి ఉప్పల లక్ష్మణ్ ప్రకటించారు. హైదరాబాద్లోని మాస్కాన్ ఉర్దూ ఆడిటోరియంలో ఆదివారం టిజెఎ ఆధ్వర్యంలో ఎన్యూజే(ఐ) రెండు రోజుల సమావేశం జరిగిం ది. ఈ సమావేశంలో ఎన్నికలు జరిగాయి. ఉపా ధ్యక్షులుగా ప్రణబ్ కుమార్ (ఢిల్లీ) ఉక్కల్కకర్ రాజేందర్ నాథ్(తెలంగాణ) సవిత కులకర్ణి (మహారాష్ట్ర), సంజయ్ రాయ్(పంజాబ్), సెక్రె టరీ జనరల్ రవి మీనాక్షి సుందరం(తమిళనాడు) కోశాధికారిగా సాదురామ్ శర్మ(ఢిల్లీ), కార్యద




ర్శులుగా నీరజ అధికారి(హర్యానా ), బియస్ ఎస్. శశి(ఆంధ్రప్రదేశ్ ), గోలేష్ స్వామి (లక్నో), ధరమ్ పాల్(హర్యానా), కార్యవర్గ సభ్యులుగా దయ గోపాలన్(తమిళనాడు), జీ. శివ ప్రసాద్(ఆంధ్రప్రదేశ్), జహిద్ అలీ (ఉత్తర?ండ్), అశోక్ ఓఝ (యుపి), ప్రీతి చౌహన్(ఢిల్లీ), హాజీ నూరోద్దీన్(అలిగ్ర), స్నేహ్ మదూర్(ఉత్తర్ ప్రదేశ్), కృషన్ భగవాన్ గుప్తా(యుపి ), రాకేష్ చంద్ర (యుపి ), ఎస్. భానుప్రకాష్(ఆంధ్రప్రదేశ్ ), ఎ. రవీంద్ర బాబు (ఆంధ్రప్రదేశ్ ), ఆర్ వీ. సూర్యనారాయణరెడ్డి(ఆంధ్రప్రదేశ్ ), మోహన్ యాదవ్ (తెలంగాణ), టిప్పు వర్ధన్ (కర్ణాటక), సంపత్ (తెలంగాణ), కెవి. రమణారావు (తెలం గాణ), డి.రాజలింగం (తెలంగాణ), అమిత్ నెహర(హర్యానా), శివకుమార్ సరస(హర్యానా), బీ. రమణ కుమార్(చెన్నై) ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు ఎన్నికల అధికారి ప్రకటించాగా, సమావేశ నికి ముఖ్య అతిథిగా హాజరైన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ నూతన కార్యవర్గానికి పేరు పేరు చదువుతూ శుభాకాంక్షలు చెప్పారు.

## పార్టీ బలోపేతం కోసమే కమిటీలు పనిచేయాలి

### -మైనార్టీ మండల అధ్యక్షుడు అఫ్రోజ్

**సూర్య,లింగంపేట్**



పార్టీ బలోపేతం కోసమే గ్రామ కమిటీలు పని చేయాలని మైనార్టీ మండల అధ్యక్షు డు అఫ్రోజ్ అన్నారు. ఆయన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మో హన్ రావ్ ఆదేశా నుసారం ఆదివారం లింగంపేట్ మండలం లోని మోతే గ్రామంలో మైనార్టీ గ్రామ కమిటీని,గ్రామ కమిటి అధ్యక్షుడు వజీర్ శంకర్ రావ్ అధ్యక్షతన,మాజీ జడ్పీటీసీ శ్రీలత సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో,గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల అభీష్టం మేరకు ఎన్నుకోవడం జరిగిందన్నారు.గ్రామ మైనార్టీ అధ్యక్షుడుగా షేక్ అలీ,ఉపాధ్యక్షుడుగా సయ్యద్ చాంద్ పాషా, కార్యదర్శిగా సయ్యద్ షాదుల్లా,మైనార్టీ యూత్ అధ్యక్షుడు సయ్యద్ ఆరీఫ్, ఉపాధ్యక్షుడు మహ మ్మద్ ఇసాక్, కార్యదర్శిగా మహమ్మద్ బాబు మియా లను ఎన్నుకో వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మైనార్టీ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు, కమిటీలు వెన్నుముాక లాంటి వారని కొనియాడారు.పార్టీ అధిష్టానం మేరకు కమిటీ లు,కార్యకర్తలు పనిచేస్తూ కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకపోయి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమం లో మాజి సర్పంచ్ రామ్ రెడ్డి,సీడిసి డైరెక్టర్ నరేందర్ రెడ్డి,మాజి సర్పంచ్ రామ్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఎదుల్, అర్షద్, ఇర్ఫాన్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని మాపాక వారోత్సవాలు

**సూర్య - మోపాల్**



అగ్ని మాపాక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చనున్న వారోత్సవాల పోస్ట ర్లను ఆదివారం సీపీ సాయి చైతన్య ఆవిష్కరించారు. క్యాంప్ కార్యాల యములో ఆదివారం కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ నర్సింగ్ రావు మాట్లాడుతూ. ఈ నెల 14వ తేది నుంచి 22వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కన్నారు. ఈ కార్యక్రమం లో ఫైర్ స్టేషన్ సూపరిండెంట్ నావజ్ ఖాన్, ఫైర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరానికి రక్తదాతలు తరలిరావాలి

### - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తలసేమియా వ్యాధి తో బాధపడు తున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదాతలు పెద్ద సంఖ్యలో విచ్చేసి రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమాద్ లో మాట్లాడుతూ రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడి అంబేద్కర్ మహాశయునికి నివాళులు అర్పించాలని అన్నారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడం జరుగు తుందని అన్నారు.తాడ్వాయి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం తొమ్మిది నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ రక్త దాన శిబిరం కొనసాగుతుందని రక్తదానం చేయాలనుకున్న వారు 9492874006 నంబర్ కి సంప్రదించాలని అన్నారు.ఈ సమావేశం లో ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్, గంప ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది.

## డబుల్ బెడ్ రూం బిల్లు చెక్కుల పంపిణీ

**సూర్య- బాన్సువాడ**



బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని నసురుల్లాబాద్ మండలానికి చెందిన డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ బిల్లు చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు.దీంతోపాటునసురుల్లాబాద్ మంలానికి చెందిన నలుగురు లబ్ధిదారు లకు ముఖ్యమంత్రి సహాయ నిధి( CMRF ) చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలోనసురుల్లాబాద్ మండల ప్రజా ప్రతినిధులతో పాటు ,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పార్లమెంట్లో వాక్ఫ్ సవర్ణ బిల్లు పై చేపట్టిన నిరసనలో లింగంపేట మైనార్టీ నాయకులు

**సూర్య,లింగంపేట్**




పార్లమెంట్లో వాక్ఫ్ సవర్ణ బిల్లు ఆల్ ఇండియా మైనా ర్టీ నాయకులు ఆదివా రం హైదరాబాద్ ట్యాంక్ బండ్ పైన చేపట్టిన నిరసన కార్య క్రమంలో లింగం పేట్ మైనార్టీ నాయకులు పాల్గొ న్నారు.వాక్ఫ్ సవరణ బిల్లు చట్ట విరుద్ధంగా ఉందని వారు ఆరోపించారు. పార్లమెంట్లో ఆమోదించిన రాష్ట్రపతి కూడా ఆ బిల్లు పైన సంతకం చేయ డం బిల్లు చట్ట రూపం దాల్చకుండా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమం ఆల్ ఇండియా ముస్లిం లాబోర్డ్ మెంబర్లు పాల్గొన్నారు. ముస్లిం లకు నాశనం చేయడానికి చట్టం తెచ్చారని ముస్లింలకు వ్యతిరేకంగా మోడీ వాక్ఫ్ చట్టం తెచ్చారని దీనివల్ల ముస్లింలకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.ముస్లింల పైన మోడీ గారు మరోసారి ఆలోచించి బిల్లుని వెనకకు తీసుకోవాలని మోనార్టీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా మైనార్టీలు,లింగంపేట్ మండల మైనార్టీ ప్రెసిడెంట్ అఫ్రోజ్, టౌన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ నిరసనలో పాల్గొన్నారు.

## ధరల పెంపుపై నిరసన వ్యక్తం చేసిన సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్

**సూర్య మోర్తాడ్**



కేంద్ర ప్రభుత్వం పేదల నడ్డి విరిసే విధంగా వంట గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు పెంచి, దేశ ప్రజలపై పెనుబారం మోపు తుందని, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కిషన్ అన్నారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలకు నిరసనలు వ్యక్తం చేశారు. అనంతరం కిషన్ మాట్లాడాతూ గత 11 ఏళ్లుగా సంపన్నులకు కొమ్ముకాస్తూ, సామాన్య ప్రజలపై ధరల పేరుట, పన్నుల పేరిట సుంకాలు పెంచి, ప్రజలను తీవ్రంగా నష్టపరుస్తున్నారన్నారు. ప్రపం చవ్యాప్తంగా చమురు, క్రూడ్ ఆయిల్ రేట్లు తగ్గిన ఇక్కడ పెట్టుబడిదా రులకు వత్తాసు పలుకుతూ, ఇష్టరీతిగా ధరలు పెంచడం సిగ్గుచేటన్నారు. కేవలం మతం మత్తులో దేశ ప్రజలను, దేశాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరి కం, ద్రవ్యోల్బణం, లాంటి సమస్యలను పట్టించుకోకుండా ప్రజలపై భారం వేయడం ఎంత మట్టుకు సమంజసం అన్నారు. ఇప్పటివరకు కేంద్రం పేదల పొట్ట కొట్టడం తప్ప ఆదుకున్నది ఏమీ లేదన్నారు. కోటీశ్వరులను మరింత కోటీశ్వరులను చేయడం కోసమే చమురు, వంటగ్యాసులను, పెంచి తమ నైజాంను చాటుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా పేద ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులతో పాటు దయాల్ సింగ్, దర్శన్ సింగ్, గోవింద్ సింగ్, దశరథ్, గజానంద్, భూమన్న, గంగాధర్, రమేష్, ఆటో చిన్నయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 1973-74 మాణిక్ భవన్ ఎస్ ఎస్ సి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

**సూర్య ఇందూర్**



జిల్లా కేంద్రం లోని మాణిక్ భవన్ పాఠశాలలో 1973-74 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు డిచ్ పల్లి లోని ఫామ్ హౌస్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్య క్రమంలో సుమారుగా 35 మంది పాల్గొన్నారు. చిన్నప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకుని ఆటపాటలతో అలరించారు. ఈ సమ్మేళ కార్యక్రమానికి హైదరాబాద్, విశాఖపట్నం మరియు ఒకరు అమెరికా నుండి కూడా రావడం జరిగింది. కార్యక్రమంలో ఆటపాటలలో గెలుపొందిన వారికి నిజామాబాద్ జిల్లా నూడా మాజీ చైర్మన్,జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అంద జేశారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో డిచ్పల్లి మాజీ సొసైటీ చైర్మన్ జైపాల్, నాగరాజు అశోక్ చిరంజీవి ఉమాపతి చంద్రసేన్ సుబ్రహ్మణ్యం రాజేశ్వర్ యోగన్న జనార్ధన్ యాదవ్ కృష్ణ ప్రసాద్ అప్పారావు కిషోర్ యాదవ్ రఘునాథ స్వామి శంకర్ రమేష్ రామారావు వీరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.